

మెదక్ కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది



శివ్వంపేట : చెన్నాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ బోళ్ల భారతీభిక్షపతి, గ్రామస్తులు



తూప్రాన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ రాఘవేందర్ గౌడ్, బీఆర్ఎస్ నేతలు



చిన్నశంకరంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యువజన సంఘాల నాయకులు

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- మెదక్ నియోజకవర్గంలో వర్ధంతి
- నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు

నమస్తే నెట్‌వర్క్, డిసెంబర్ 6 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని దళిత బహుజన సంఘాలు, అన్నివర్గాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం మెదక్ నియోజకవర్గంలో అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

**మెదక్ కలెక్టరేట్‌లో..**

మెదక్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి కృషిచేశారని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనియాడారు. మెదక్ కలెక్టర్‌లో బుధవారం ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మశ్రీ, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యునూస్, బలరాం, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



నిజాంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దళిత సంఘం, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు



వెల్దుర్తి : మాసాయిపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మెదక్ అర్బన్ : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



రామాయంపేట : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ దళిత సంఘాలు



: పెద్దశంకరంపేటలో అంబేద్కర్ చిత్రపతానికి పూలమాల వేసిన నివాళులర్పిస్తున్న దళిత సంఘం బాధ్యులు



కొల్చారం : పోతంశెట్‌పల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నేతలు



చిలిపిచెడ్ : చండూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులు



మెదక్ మున్సిపాలిటీ : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చేగుంటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ చైర్మన్ అయిత పరంజ్యోతి

### సాంబశివరావును సన్మానించిన
# మెదక్ జిల్లా సీపీఐ నేతలు



సాంబశివరావును సన్మానిస్తున్న ఖాలేక్

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 6 : కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావును బుధవారం మెదక్ సీపీఐ జిల్లా కార్యదర్శి టీఎం ఖాలెక్ హైదరబాద్‌లోని మగ్దూంభవన్‌లో కలిసి సన్మానించారు. ఆయన వెంట నాయకులు రాజుగౌడ్, అశోక్‌చారి, జంగం స్వామి, అజీజ్ ఉన్నారు.

## చిట్కుల్‌లో పరీక్షాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

చిలిపిచెడ్, డిసెంబర్ 6 : మండలంలోని చిట్కుల్ హైస్కూల్‌లో పదో తరగతి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మండల సర్వసభ సమావేశంలో ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి, వైస్ఎంపీపీ విశ్వంభరస్వామి అన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో శశిప్రభ ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. పదో తరగతి సెంటర్‌ను చిలిపిచెడ్‌తోపాటు చిట్కుల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేయాలని వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముసాదిక్, వైస్ ఎంపీపీ విశ్వంభరస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు షఫీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# చోరీ కేసును త్వరలో ఛేదిస్తాం

**-మెదక్ డీఎస్పీ ఫణీందర్**

కొల్చారం, డిసెంబర్ 6 : మండలంలోని ఎనగండ్ల పంచాయతీలోని దుంపలకుంట వద్ద ఉన్న రేణుకాఎల్లమ్మ ఆలయంలో జరిగిన చోరీ కేసును త్వరలోనే ఛేదించి, దొంగలను పట్టుకుంటామని మెదక్ డీఎస్పీ ఫణీందర్ తెలిపారు. మంగళవారం రాత్రి దొంగతనం జరిగిన దుంపలకుంట ఎల్లమ్మ ఆలయాన్ని బుధవారం ఆయన పరిశీలించి, దొంగతనం జరిగిన తీరును ఎస్సై మహ్మద్‌గౌస్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చోరీల నియంత్రణకు పోలీస్‌శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎల్లమ్మ ఆలయంలో జరిగిన చోరీలో భాగంగా ఆలయ హుండీని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి కొంతమేర నగదుతో పాటు ఆలయ సామగ్రిని దొంగిలించినట్లు తెలిపారు. ఇప్పటికే క్లూస్ టీం ద్వారా పూర్తి ఆధారాల సేకరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో నిందితులను పట్టుకుని రిమాండ్ చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలపాలని సూచించారు. డీఎస్పీ వెంట కొల్చారం ఎస్సై మహ్మద్ గౌస్, క్లూస్ టీం సిబ్బంది లక్ష్మీకాంత్, శ్రీధర్, కానిస్టేబుల్ మహేశ్ ఉన్నారు.

### హెచ్‌పీ గ్యాస్ లబ్ధిదారులు
# ఈ-కేవైసీ చేసుకోండి

రామాయంపేట, డిసెంబర్ 6 : రామాయంపేట పట్టణంతోపాటు నిజాంపేట మండలంలోని గ్యాస్ వినియోగదారులు తమ గ్యాస్ బుక్కుతో పాటు ఆధార్ కార్డు, వెంట తీసుకుని రామాయంపేటలో ఉన్న శ్రీభవానీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీకి రావాలని నిర్వాహకులు సంతోష్‌కుమార్ తెలిపారు. గ్యాస్ వినియోగదారులు తమ గ్యాస్‌బుక్‌పై ఈ-కేవైసీ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## చికిత్స పొందుతూ చిన్నారి మృతి

అల్లాదుర్గం, డిసెంబర్ 6: ఆటో ఢీకొనడంతో చికిత్స పొందుతూ చిన్నారి మృతిచెందిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. అల్లాదుర్గం గ్రామానికి చెందిన ఇదునూరి అక్షర (2) ఇంటి వద్ద ఆడుకుంటున్నది. ఈ నేపథ్యంలో జోగిపేటకు చెందిన హెచ్‌పీ గ్యాస్ కంపెనీ ఆటో ఢీకొట్టింది. దీంతో అక్షరకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు జోగిపేట దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నీలోఫర్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సంపత్‌రెడ్డి చిత్రం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

# సంపత్‌రెడ్డికి నివాళి

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 6 : జనగామ జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి గుండెపోటుతో మృతిచెందడంతో మెదక్ బీఆర్ఎస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిలర్లు జయరాజ్, సమియొద్దీన్, ఉమర్, బీఆర్ఎస్ నేతలు రాగి అశోక్, మోచీ కిషన్, ఫాజిల్, ప్రసాద్, కిరణ్, రాజు, జుబేర్, లక్ష్మణ్, మోహన్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT MEDAK**
**O.S.No. 386 of 2023**

**Between:**
Dodla @ Neerudi Bharathamma and 03 others ...*Plaintiffs*
AND
To whomsoever it may concern ...*Defendants No. 4*

**NOTICE**

Please take notice that, the Plaintiffs herein namely Dodla @ Neerudi Bharatamma, W/o. Sri Srinivas, D/o. Late Sri D.Agamaiah, Aged about 35 yrs., Occ: Agriculture, R/o. H.No. 1-22, Ram Sanpally (V), Andole (M), Dist. Medak and 03 others are filed the above suit before this Hon'ble Court for Declaration, as the Plaintiffs are the Legal Heirs, and Successors of deceased Dodla Agamaiah, S/o. Durgaiah, who is owner of property i.e., agricultural land in Sy.No. 56/అ1, extent Ac. 01.0150 gts. and Sy.No. 66/ఆ1, extent Ac. 0.1225, both the properties are situated at Konapur (V), Kulcharam (M), Dist. Medak and consequential relief of declaring the Doc.No. 425 of 2023, Dt. 13-03-2023, as null and void and so also rectification of revenue entries and the above suit is posted on 11-12-2023, before the above said Court and persons who are having any objections may appear either in person or through counsel, on the above said Date and Court.

// BY ORDER OF THE COURT //
Sd/- **S. SHIVA PRÄSAD,** Advocate
Office: H.No. 5-6, (V). Gadi peddapur, (M). Alladurg, Medak Dist-502 270,
**Cell: 8185071345.**